## కరోండా పండ్లు ప్రయోజనాలు



అరుదుగా దొరికే కరోండా పండ్లు తినడానికి ఘాటుగా, పులుపుగా ఉంటాయి. చూడటానికి ఇవి పరిమాణంలో చాలా చిన్నగా ఉంటాయి. కానీ ఈ పండ్లు వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు చాలానే ఉన్నాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్, యాంటిపైరేటిక్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, కూలింగ్, యాంటెల్మింటిక్, యాంటీ బాక్టీరియల్, యాంటీ-క్యాన్సర్, యాంటీ-అల్సర్, యాంటీ స్కోర్బ్యుటిక్ వంటి లక్షణాలు ఉన్నాయి. ఇవి అనారోగ్య సమస్యలు రాకుండా కాపాడతాయి. అయితే ఈ పండ్లతో కొందరు ఊరగాయలు, మసాలాలు కూడా తయారు చేస్తారు. రోజుకి కనీసం ఒక పండు తీసుకున్న ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయి. రోజుకి ఒక కరోండా పండు తినడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. రక్త పోటు అదుపులో ఉండటంతో పాటు గుండె జబ్బులు రాకుండా ఉండటంలో ఈ పండు సాయపడుతుంది. ఈ పండు తినడం నచ్చకపోతే జ్యూస్ అయిన తాగవచ్చు. దీని వల్ల శరీరంలోని అన్ని భాగాలకు సరిగ్గా రక్త ప్రసరణ జరుగుతుంది. కాబట్టి ఏదో విధంగా రోజూ ఈ పండును తీసుకోవడం మంచిది. ఈ పండును తినడం వల్ల కడుపు నిండుగా అనిపిస్తుంది. దీని వల్ల ఆకలి వేయక..ఎలాంటి చిరు తిండ్లు తినకుండా ఉంటారు. దీంతో తొందరగా బరువు తగ్గుతారు. రోజులో తప్పనిసరిగా ఒక పండు అయిన తింటే ఎలాంటి చిట్కాలు పాటించకుండా బరువు తగ్గుతారు. రక్త హీనతతో బాధ పడుతున్నవాళ్లు రోజుకి ఒక్కసారి అయిన ఈ కరోండా పండు తింటే బలంగా ఉంటారు. దీని వల్ల రక్త హీనత సమస్య తగ్గడంతో పాటు రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది.

# రాత్రి గింజలను నానబెట్టి తింటే.. బోలెడన్నీ ప్రయోజనాలు



ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో బాగా ట్రెండ్ అయిన వాటిలో అవిసె గింజలు ఒకటి. పురాతన కాలం నుంచి ఉన్న ఇవి ఆరోగ్యాన్ని కాపాడటంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. ఈరోజుల్లో చాలా మంది వీటిని అధికంగా వాడుతున్నారు. వీటితో హెయిర్ ప్యాక్ లు ఎక్కువగా వేస్తున్నారు. వీటివల్ల తొందరగా జుట్టు పెరుగుతుందని భావించి వాడుతున్నారు. వీటిని రోజూ ఏదో విధంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యం తొందరగా మెరుగుపడుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. అవిసె గింజలని పోషకాల గని అని కూడా అంటారు. ఇందులో ఉండే ప్రోటీన్లు, ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. అయితే వీటిని రాత్రి నానబెట్టి తింటే ఆరోగ్యానికి చాలా మంచిది. రాత్రి నానబెట్టి పొద్దునే తీసుకుంటే.. జీర్ణ సమస్యలు ఉన్నవాళ్లకి బాగా ఉపయోగపడుతుంది. పరగడుపున తినడం వల్ల కడుపు ఖాళీ అవుతుంది. అలాగే పేగు సమస్యల నుంచి కూడా విముక్తి కలుగుతుంది. ఇందులో ఉండే ఫైబర్, లిగ్నన్స్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. దీనివల్ల అతిసారం, మలబద్ధకం వంటి సమస్యలు కూడా తగ్గుతాయి. రోజూ ఉదయం లేదా సాయంత్రం నానబెట్టిన ఫ్లాక్స్ సీడ్ వాటర్ తాగడం వల్ల జుట్టు ఆరోగ్యంగా ఉండటంతో పాటు బలంగా కూడా ఉంది. ఇందులో ఉండే విటమిన్ ఇ, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, బి విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ ను తగ్గించి.. జుట్టు పెరుగుదలకు సహాయపడుతుంది. నానబెట్టిన అవిసె గింజలను తినడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గుతుంది. అలాగే క్యాన్సర్ వంటి సమస్యలు కూడా రాకుండా కాపాడుతుంది. రాత్రంతా నీటిలో అవిసె గింజలను నానబెట్టి ఉంచితే కాస్త ఉబ్బుతాయి. ఉదయాన్నే తినడం వల్ల కడుపు నిండుతుంది. దీంతో చిరు తిండ్లు వంటివి తినకుండా ఉంటారు. దీనివల్ల బరువు తగ్గుతారు. అవిసె గింజలు అధిక రక్తపోటును తగ్గించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఈ గింజల వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. అలాగే ఎలాంటి ఇన్ఫెక్షన్లు రాకుండా కాపాడుతుంది. మధుమేహం ఉన్నవాళ్లకి కూడా అవిసె గింజలు బాగా పని చేస్తాయి. వీటిని కాస్త వేయించి తిన్నా కూడా మధుమేహం తగ్గుతుంది.

## ఈ పండ్లు రోజు తింటే.. ముసలితనం కనిపించకుండా యంగ్‌గా ఉంటారు



కొందరికి వయస్సు పెరిగితే చర్మం మీద ముడతలు వస్తాయి. దీంతో యంగ్ గా కనిపించకుండా తొందరగా ముసలితనం వచ్చేస్తుంది. వయస్సు అనేది రోజురోజుకి పెరుగుతుంది. ఎంత వయస్సు పెరిగిన యంగ్ గా కనిపించాలంటే కొన్ని జాగ్రత్తలు పాటించాలి. మనం తినే ఫుడ్, అలవాట్లు, వ్యాయామం వంటివి అన్ని చేస్తేనే వయస్సు పెరిగిన చర్మంపై ముడతలు రాకుండా ఉంటాయి. ఆయిల్ ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవడం, ఫాస్ట్ ఫుడ్ వంటి వాటి వల్ల ముఖంపై తొందరగా ముడతలు వస్తాయని వైద్య నిపుణులు అంటున్నారు. ఆరోగ్యంగా ఉండటానికి చాలా మంది ఎక్కువగా పండ్లు తింటుంటారు. వీటిని మీ డైట్ లో చేర్చుకుంటే ముసలితనం తొందరగా రాదు. వయస్సు పెరిగిన యంగ్ గా కనిపించాలంటే.. కొన్ని రకాల పండ్లను తప్పకుండా మీ డైట్ లో చేర్చుకోవాలి. మరి యంగ్ గా కనిపించడానికి రోజూ తినాల్సిన పండ్లు ఏవో మరి తెలుసుకుందాం. దానిమ్మ పండులో పోటాషియం, ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఇవి చర్మాన్ని కాపాడటంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఈ గింజలను తినడం వల్ల రక్తం పెరగడంతో పాటు స్కిన్ కూడా కాంతివంతంగా తయారవుతుంది. అలాగే యూవీ కిరణాల నుంచి కాపాడుతుంది. ఇందులో విటమిన్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి చర్మంపై ముడతలు రాకుండా కాపాడంతో పాటు వయస్సు పెరిగిన యంగ్ గా ఉండేలా చేస్తుంది. యవ్వనంగా ఉండేందుకు ద్రాక్ష బాగా సహాయ పడుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు ముసలితనం రాకుండా కాపాడుతుంది. ఇందులో విటమిన్ సీ ఎక్కువగా ఉంటుంది. ఇది చర్మంపై ఉండే ముడతలను, మచ్చలను పోగొట్టి.. స్కిన్ మెరిసేలా చేస్తుంది. వారానికి కనీసం ఒక్కసారి అయినా ద్రాక్ష తినడం వల్ల అందంతో పాటు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. ఇందులో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. అయితే ఇవి రేటు ఉంటాయి.

## అధికంగా గ్రీన్ టీ తాగితే.. ఎంత ప్రమాదమో మీకు తెలుసా?





ఆరోగ్యానికి మంచిది అని చాలా మంది గ్రీన్ టీ తాగుతుంటారు. ఉదయం, సాయంత్రం వేళలో గ్రీన్ టీని ఎక్కువగా తాగుతుంటారు. ఈ టీ తాగడం వల్ల తొందరగా బరువు తగ్గుతారు. అలాగే రోగానిరోధక శక్తి కూడా పెరుగుతుంది. అయితే ఆరోగ్యానికి మంచిది అని గ్రీన్ టీని అధికంగా తీసుకుంటే అనారోగ్య సమస్యలు తప్పవని వైద్య నిపుణులు చెబుతున్నారు. గ్రీన్ టీని రోజూ మితంగా మాత్రమే తీసుకోవాలి. అధికంగా తీసుకుంటే శరీరంలో ఐరన్ లోపం ఏర్పడుతుంది. అలాగే శరీరంలో పొటాషియం, కాల్షియం వంటి పోషకాలను కూడా అడ్డుకుంటుంది. దీనివల్ల ఎముకలు తొందరగా బలహీనంగా మారుతాయి. దీనివల్ల బోలు ఎముకుల వ్యాధి వంటివి వస్తాయి. కాబట్టి గ్రీన్ టీని అతిగా తాగవద్దు. చాలా మంది ఉదయాన్నే ఏమి తినకుండా గ్రీన్ టీ తాగుతుంటారు. ఇలా తాగడం వల్ల కొందరికి కడుపులో మంట వస్తుంది. అలాగే గ్యాస్టిక్, ఎసీడీటీ వంటి సమస్యలు కూడా వస్తాయి. అధిక మొత్తంలో గ్రీన్ టీ తాగుతున్న వాళ్లకి నిద్రలేమి వచ్చే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు అంటున్నారు. ఇందులో ఉండే కెఫిన్ నిద్ర రాకుండా చేస్తుంది. కెఫిన్ వల్ల మెదడుకి రక్తం సరఫరా కాదు. దీనివల్ల అనారోగ్య సమస్యలు వస్తాయి. గ్రీన్ టీలో ఉండే టానిన్ తలనొప్పి వచ్చేలా చేస్తుంది. అధిక మొత్తంలో గ్రీన్ టీ తాగితే వాంతులు, కళ్లు తిరగడం, ఎక్కువగా తలనొప్పి వంటివి వస్తాయి. అలాగే కాలేయం మీద కూడా ఎక్కువగా ప్రభావం చూపిస్తుంది. కాబట్టి రోజుకి ఒకటి నుంచి రెండు కప్ ల గ్రీన్ టీ మాత్రమే తాగాలి. అంత కంటే ఎక్కువగా తాగితే అనారోగ్య సమస్యలు తప్పవు. ఈ గ్రీన్ టీ మొక్కలను ఫ్లోరైడ్? అధికంగా ఉండే ప్రాంతాల్లో పెంచుతారు. దీనివల్ల గ్రీన్ టీలో అధికంగా ఫ్లోరైడ్? ఉంటుంది. అయితే ఈ టీని ఎవరు ఎక్కువగా తాగుతారో వాళ్లకి ఫ్లోరోసిస్ వ్యాధి వచ్చే ప్రమాదం ఉంది. దీని వల్ల దంతాలు, ఎముకల రంగు మారి.. బలహీనంగా తయారవుతాయి. గ్రీన్ టీ ఎక్కువగా తాగడం వల్ల కొందరికి జీర్ణ సమస్యలు కూడా వస్తాయి.

## హైబీపీ ఉందా? బ్రేక్ ఫాస్ట్‌లో ఈ పదార్థాలు తీసుకోవద్దు

అందరూ కూడా తప్పకుండా పొద్దున్న బ్రేక్ ఫాస్ట్ తింటారు. ఉదయం తినడం చాలా ముఖ్యం. కొందరు బిజీ వర్క్ వల్ల తినడం మానేస్తారు. అయితే ఎంత బిజీ అయిన కూడా అసలు బ్రేక్ ఫాస్ట్ మానకూడదని వైద్య నిపుణులు చెబుతున్నారు.సాధారణంగా బ్రేక్ ఫాస్ట్ లో ఇడ్లీ, దోస, ఉప్మా వంటి టిఫిన్స్ తీసుకుంటారు. అయితే పొద్దున్న బ్రేక్ ఫాస్ట్ చేయకపోవడం వల్ల చాలా మంది అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్నారు. ఈ మధ్య కాలంలో ఎక్కువ మంది హైబీపీ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. అసలు ఈ కాలం వాళ్లు ఫుడ్ విషయంలో జాగ్రత్తగా ఉండరు. అయితే హైబీపీ ఉన్నవాళ్లు ఆహార విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. లేకపోతే సమస్య తీవ్రం అవుతుంది. హైబీపీ ఉన్నవాళ్లు ఉదయం బ్రేక్ ఫాస్ట్ టైంలో కొన్ని ఆహార పదార్థాలు మాత్రమే తినాలి. మరి ఆ పదార్థాలేంటో తెలుసుకుందాం.

ఆరోగ్యంగా ఉండాలని చాలా మంది వీటిని తింటుంటారు. అయితే బీపీ సమస్యతో ఇబ్బంది పడుతున్నట్లయితే.. ఉదయం బ్రేక్ ఫాస్ట్ లో అధిక సోడియం ఉన్న తృణధాన్యాలు తినకూడదు. మార్కెట్‌లో దొరికే తృణధాన్యాల్లో ఎక్కువగా ఉప్పు, సువాసన కోసం కొన్ని రసాయనాలు కలుపుతారు. ఇందులో సోడియం అధికంగా ఉండటం వల్ల ఇది బీపీకి అంత మంచిది కాదు. కాబట్టి సహజంగా పండించే తృణధాన్యాలను ఎంచుకోవడం ముఖ్యం. ఎక్కువగా హైబీపీ ఉన్నవాళ్లు వేపుడు కూరలను బ్రేక్ ఫాస్ట్ లో తీసుకోకపోవడం మంచిది. వేయించిన కూరల్లో ఎక్కువగా అనారోగ్యమైన కొవ్వులు ఉంటాయి. దీనివల్ల బరువు ఎక్కువగా పెరుగుతారు. దీనివల్ల రక్తపోటు తొందరగా పెరుగుతుంది. కాబట్టి బ్రేక్ ఫాస్ట్ లో వేపుడు కూరలు తీసుకోకపోవడం మంచిది. పాల ఉత్పత్తులను ఎక్కువ మంది బ్రేక్ ఫాస్ట్ కింద తింటుంటారు. అయితే హైబీపీ ఉన్నవాళ్లు ఫుల్ ఫ్యాట్ మిల్క్, ఫుల్ ఫ్యాట్ చీజ్ వంటి వాటికి దూరంగా



ఉండాలి. అప్పుడు తగ్గే అవకాశం ఉంటుంది. అయితే అధిక కొవ్వు పాల ఉత్పత్తులకు బదులుగా స్కిమ్డ్ మిల్క్ వంటి వాటిని తీసుకోవడం మేలు. బ్రెడ్, పెస్ట్రీ వంటి వాటిని అసలు తినకూడదు. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి.

Edited, Printed, Published & Owned by Sri N.Chandra Shekhar, Printed at Laxmi Printers, D.No: 1-1-149/A, Gandhi Nagar, Kapra Mandal, Ecil, Medchal District. Telangana. Corporate Office : RamaKrishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India. Website: www.subhatelangana.in Gmail : subhatelangana@gmail.com Cell : 7799911110